ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 08.05.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ జనతా పార్టీ దేశ ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యం ఇస్తుందని, అదే లక్ష్యంతో పని చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో హాస్టళ్లు, మెస్సులు మూసివేస్తున్నట్లు విడుదల చేసిన సర్క్యులర్ నిజం కాదని నిరూపించాలని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
3. కాంగ్రెసు, BRS నాయకులు కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
4. రాష్ట్రంలో నిన్న కురిసిన భారీ వర్షాలకు 12 మంది మరణించారు. కాగా, రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ సూచించింది.

**PM WARANGAL**

దేశంలో వర్ణ వివక్షతో ప్రజలను అగౌరపరిస్తే సహించేది లేదని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. వరంగల్ లో ఈరోజు ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ దేశానికి మొదటి ప్రాధాన్యం ఇస్తుందని, అదే విధానం మీద పని చేస్తుందని - కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి కుటుంబ పార్టీలు తమ కుటుంబాలకు ప్రాధాన్యమిస్తాయని విమర్శించారు. కుటుంబానికి ప్రాధాన్యతనిచ్చి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధానమంత్రి పివి నరసింహరావును అగౌరవపరిచిందని ఆరోపించారు. ఎన్డీఏకు పివి

నరసింహారావు పట్ల గౌరవం ఉందని అందుకే ఆయనను భారతరత్నతో సత్కరించినట్లు చెప్పారు. అభివృద్ధికి ఓటు వేసి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతిసే పార్టీలకు గుణపాఠం నేర్పాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంలో నిందితులుగా ఉన్న బిఆర్ఎస్ మద్దతుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడుతోందని, కాంగ్రెస్, ఇండి భాగస్వాములు ఎక్కడైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆ రాష్ట్రాన్ని ఏటిఎంగా మార్చుకుంటున్నారని నరేంద్రమోదీ ఆరోపించారు. అంతకుముందు కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గం వేములవాడ బహిరంగ సభలో నరేంద్రమోది మాట్లాడుతూ... బిఆర్ఎస్, కాంగ్రెస్ లను విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకే నాణానికి బొమ్మా, బొరుసని విమర్శించారు.

**NSD**

TPCC-NIRANJAN

మాజీ ప్రధానమంత్రి , దివంగత నేత పీవీ నర్సింహరావుకు కాంగ్రెస్ పార్టీతో ఉన్నఅనుబంధాన్నిఎవరూ విడదీయలేరని , అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనను ఎంతో గౌరవించిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిరంజన్ ఈ రోజు విలేకరులతో మాట్లాడుతూ పీవీ నర్సింహరావుకు కుటుంబంతో కంటే పార్టీతోనే అనుబంధం ఎక్కువగా ఉండేదని అన్నారు. కరీంనగర్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని ఆరోపించడం సరికాదని నిరంజన్ అన్నారు.

KTR

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో హాస్టళ్లు, మెస్సులు మూసివేసారని పేర్కొంటూ వెలువడిన సర్క్యులర్ అబద్దపు సర్క్యులర్ అని నిరూపించాలని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కె తారక రామారావు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. విశ్వవిద్యాలయంలోని హాస్టళ్లు, మెస్సులు మూసివేసారని పేర్కొంటూ వెలువడిన సర్క్యులర్ అబద్దపు సర్క్యులర్ అని, అలాగే బిఆర్ఎస్ సామాజిక మాధ్యమ కన్వీనర్ , మన్నె కృషాంక్ సామాజిక మాధ్యమంలో

చేసిన పోస్టు అబద్ధమనీ నిరూపించాలని , తారక రామారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణతో కృశాంక్ చంచల్ గూడ జైలుకు వెళ్ళగా , ఆయనను కలిసిన అనంతరం కే తారక రామారావు జైలు బయట విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

కిషన్ రెడ్డి:

రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారనీ , ఆ పార్టీ రిజర్వేషన్ ప్రచారం విఫలం అయిందని కేంద్రమంత్రి BJP రాష్ట్ర అధ్యక్షులు G కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో విలేకరులసమావేశంలో మాట్లాడుతూ, రిజర్వేషన్ లబ్ధిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెసు , BRS రెండూ ఒకటేనని ఆ పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిలో అభద్రతాభావం, అసహనం పెరిగిపోయాయని అన్నారు.

----MSL

**BJP KISHAN:**

ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని , పోలింగ్ శాతాన్ని పెంచాలని కేంద్ర మంత్రి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షడు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీని మరోసారి ప్రధానమంత్రిగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ మేరకు నాంపల్లి నియోజకవర్గంలో కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత పదే ళ్లుగా బీఆర్ఎస్ దోచుకుంటే.. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు.

MSM

**<u>WATER:</u>**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు నారాయణపూర్ ఆనకట్ట నుంచి జూరాల ప్రాజెక్టుకు రెండు టిఎంసీల నీరు విడుదల చేయడానికి కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది. ఈ అత్యవసర నీటి విడుదల ఈరోజు ప్రారంభమైంది. రేపటి కల్లా ఈ నీరు జూరాల ప్రాజెక్టుకు చేరుకుంటుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తాగునీటి అవసరాలకు ప్రత్యేకంగా ఈ నీరు వినియోగించుకుంటారు.

**PN**

**Revised-మహబూబాబాద్ ప్రొఫైల్:**

తెలంగాణలోని 17 లోక్సభ నియోజకవర్గాలలో రెండే ST రిజర్వ్డ్ స్థానాలు కాగా , అందులో ఒకటైన మహబూబాబాద్ లో మూడు ప్రధానపార్టీలు బలమైన అభ్యర్థులను బరిలోకి దించటంతో ఎన్నికల పోరు ఆసక్తి కల్గిస్తోంది. ప్రధానపార్టీల స్టార్ క్యాంపెనర్లు తమ అభ్యర్థుల విజయావకాశాలకోసం ప్రచారం చేస్తూండగా , స్వతంత్రులు, ఇతర పార్టీ ల అభ్యర్థులు కూడా ప్రచారం ఉధృతం చేశారని మా విలేకరి సోమా పురుషోత్తం అందిస్తున్న నివేదిక:

Voicecast: మహబూబాబాద్ లోక్సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న BJP అభ్యర్థి సీతారాం నాయిక్ కోసం ప్రధానమంత్రి బిజెపి సీనియర్ నాయకులు నరేంద్ర మోదీ ఈ రోజు వరంగల్ వేదికగా మద్దతు కోరారు. కేంద్ర మంత్రులు పలువురితోపాటూ , పార్టీ జాతీయ అధ్యక్షులు JPనడ్డా కూడా ప్రచారం చేశారు. దేశ అభివృద్ధి కోసం తనను గెలిపించాలని సీతారాం నాయిక్ కోరుతున్నారు..

(Soundbyte- సీతారాం నాయిక్)

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ కోసం ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో పాటూ , మంత్రులు సీతక్క , తుమ్మల నాగేశ్వర్ రావు , నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేశారు. బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనాని బలరాం నాయిక్ చెబుతున్నారు.

(Soundbyte-బలరాం)

BRS అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత తరఫున ఆ పార్టీ అధినేత K చంద్రశేఖర్ రావు, సీనియర్ నాయకులు హరీష్ రావు , తారకరామారావు ఇప్పటికే ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అమలుకాని హామీలను నమ్మవద్దని KCR హితవుపలికారు. కేంద్రంలో రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవటానికి తనను గెలిపించాలని మాలోత్ కవిత ఓటర్ల మద్దతు కోరుతున్నారు.

(Soundbyte-KCR)

వీరితోపాటూ ఇతర పార్టీలు, 11 మంది స్వతంత్రులు సహా మరో 20 మంది పోటీలో ఉన్నారు. బహుజన సమాజ్ పార్టీ నుంచి కోనేటి సుజాత , ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి అరుణ్ కుమార్ బరిలో ఉన్నారు. ప్రచారానికి గడువు కొద్దిరోజులే ఉండటంతో వివిధ పార్టీల అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం చేస్తున్నారు. దీంతో మానుకోట విజయం ఎవరిని వరిస్తుందో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

----PTC, మహబూబాబాద్.

**గవర్నర్:**

ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని హైదరాబాద్ రాజ్ భవన్ లో ఘనంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ CP రాధాకృష్ణన్ ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులకు, వాలంటీర్లకు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవా కార్యక్రమాలను అభినందించారు. సంక్షోభ సమయాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు చేపడుతున్న సేవా, సహాయ కార్యక్రమాలు వెలకట్టలేనివని, వారిని అభినందించారు.

**పిఎస్**

**DIED:**

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిన్న కురిసిన భారీ వర్షాలకు 12 మంది చనిపోయినట్లు వార్తలను బట్టి తెలుస్తోంది. హైదరాబాద్ సమీపంలోని బాచుపల్లిలో గోడకూలి ఆరుగురు కార్మికులు, ఒక బాలుడు మరణించారు. రేణుక ఎల్లమ్మ గుడి కాలనీలో నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవంతి వద్ద 30-40 అడుగులున్న గోడ కూలిపోవడంతో ఈ ఘటన జరిగిందని బాచుపల్లి

పోలీస్ ఇన్స్ పెక్టర్ తెలిపారు. మృతులంతా ఒడిస్సా, చత్తీస్ గడ్ వలస కార్మికులుగా గుర్తించారు. మృతుల భౌతిక కాయాలను శవ పరీక్ష కోసం గాంధి ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. సంఘనటా స్థలంలో రాత్రి చేపట్టిన చర్యల్లో భద్రత సిబ్బంది ఐదుగురిని రక్షించారు. బాచుపల్లి పోలీసులు భవన నిర్మాణ యజమానిపై కేసు నమోదు చేశారు. అదే విధంగా  బేగంపేట్ నాలా లోకి రెండు మృత దేహాలు ఈ ఉదయం కొట్టుకు వచ్చాయి. బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీనీ  ఆనుకుని ప్రవహిస్తున్న కూకట్ పల్లి నాలాలో ఈ మృతదేహాలు   ఎక్కడి నుంచో కొట్టుకుని వచ్చాయని పోలీసులు తెలిపారు.

**DESK**

**WEATHER:**

రాష్ట్రంలో హైదరాబాద్, తదితర ప్రాంతాలలో నిన్న తీవ్రమైన వర్షాల కారణంగా వాతావరణ శాఖ వచ్చే మూడు రోజులకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, రాజన్న సిరిసిల్లా, సిద్దిపేట, యాదాద్రీ భువనగిరి, మెదక్, నాగర్ కర్నూల్, భద్రాద్రీ కొత్తగూడెం, ఖమ్మం, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ సూచించింది.

**PN**

**RESULTS:**

ఆంధ్రప్రదేశ్ లో ఈరోజు పాలిసెట్ ఫలితాలను సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ నాగరాణి విడుదల చేశారు. లక్షా 24 వేల మంది విద్యార్థులలో 87.61 శాతం ఉత్తీర్ణులయ్యారు.

**PN**

**PM - WARANGAL:** Prime Minister and senior BJP Leader Narendra Modi said that country will not tolerate the disrespect of people on the basis of their skin colour. Addressing a election meeting in Warangal today, Narendra Modi said BJP's policy is Nation First and it works on that policy, whereas parties like the Congress and BRS have a family first policy. This family first policy is also the reason that Congress neglected and disrespected former Prime Minister late P V